N12<527842314 021
LS
ubTÜBINGEN

C. Eberhardt, Buchbinder.

hbinder.

413 [illegible] 1 [illegible]

TELUGU

AND

SANSCRIT

PROVERBS.

Proverbs are the daughters of daily experience.

DUTCH PROVERB.

ఆంధ్రలోకోక్తిచంద్రిక.

A

COLLECTION

OF

TELUGU PROVERBS

TRANSLATED, ILLUSTRATED, AND EXPLAINED;

TOGETHER WITH SOME

SANSCRIT PROVERBS

PRINTED IN THE DEVANÂGARÎ AND TELUGU CHARACTERS.

BY

CAPTAIN M. W. CARR,
Madras Staff Corps.

K. UNIV. BIBL. TÜBINGEN

MADRAS:
PRINTED AND SOLD AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS,
18, CHURCH STREET, VEPERY.
LONDON:
SOLD BY TRÜBNER AND CO. 60, PATERNOSTER ROW.
1868.

[All rights reserved.]

Ci XIV. 64

Printed by H. W. Laurie, Madras.

PREFACE.

THE collection of Telugu Proverbs contained in this volume was commenced several years ago, at the request of the translator, by Râvipâṭi Guruvayya Gâru, the able Munshî to the Telugu Translator to the Government of Madras, who has up to within a late date perseveringly laboured in adding to the small beginning at first made. To him therefore the public are indebted for this gathering of the 'household words,' and homely maxims of his countrymen and countrywomen—the property specially of the latter for, as among other nations so among the Hindûs, "the women of the family retain a larger number of such household words in their memories, than any other class of the community."*

That Proverbial phrases give an insight into the minds and sentiments of a people that cannot otherwise be easily obtained, will generally be admitted. It is hoped that the present addition to the numerous collections of "people's words"† may not be altogether profitless.

In the translation, escape from the accusation *Translators, traitors*‡ by the preservation as far as possible of the idea contained in the original, has been aimed at, and to this end, the rendering has been made as literal as could be, leaving it to the English reader to transfer the sentiment into epigrammatic language of his own.

The difficulty of transferring proverbs—intertwined as they are with the peculiar thoughts, manners, and customs of a people—from their own language to another tongue will be acknowledged, and the defects of the present work in that respect, will, it is hoped, be pardoned. As has been well said, "Transport them under other skies, or, which is still more fatal, empty them from vessel to vessel, and their strength

* *Friend of India*, June 18, 1868.

† लोकोक्तिः

‡ Traduttori, traditori.

and flavour will in great part have disappeared in the process."* The translator is under obligation to R. Guruvayya Gâru for his valuable assistance.

In the hope of making this collection of their sayings more acceptable to Telugu readers who have had an English education, European proverbs exactly or approximately corresponding to some of the Telugu Proverbs, have been quoted by way of illustration. The similarity in many instances is striking. These European Proverbs have been culled from the useful volumes in Bohn's Antiquarian and Classical Libraries, and from Kelly's Proverbs of all Nations.

In respect to the few Sanscrit Proverbs which are appended, it is scarcely necessary to state that no pretension is here made to present a collection of proverbial sayings and Aphorisms found in the literature of that language. For such the reader must go to the Indische Sprüche of Professor Böhtlingk. (St. Petersburgh, 1863-65.) Some Sanscrit phrases were collected promiscuously with Telugu proverbs, and it was thought expedient to separate them. To these others were added from the *Kavitâratnâkara* and other sources. For the convenience of Telugu readers, unacquainted with the Devanâgarî character, these proverbs have also been printed in the Telugu character. In the translation of the Sanscrit portion, material assistance has been rendered by Śrîrekam Râmânuja Sûri, Head Telugu Munshî in the Madras Presidency College.

In the Supplement will be found additional Telugu proverbs, an Index Verborum, and an Index to the European Proverbs.

The translator has to thank the Rev. P. Percival, Professor of Vernacular literature, Madras Presidency College, for kindly placing at his disposal a MS., containing a large number of Telugu Proverbs.

His acknowledgments are also due to the printers for their pains and labour.

MADRAS, *July*, 1868.

* Archbishop Trench.

*** As this collection is doubtless very far from complete, the translator will feel obliged by the communication of Telugu proverbs not found herein.

CONTENTS.

	Page
Telugu Proverbs	1—368
Sanscrit Proverbs	369—487

For Corrigenda, &c., see Supplement.

ఆంధ్రలోకోక్తిచంద్రిక.

TELUGU PROVERBS.

అ

1. అంగటివీధిలో అబ్బా అంటే, యెవరికి పుట్టినావురా కొడకా అన్నట్టు.

When addressed [by his son] in the bazar as "Father," he replied, "Son! unto whom wert thou born?"

(See Nos. 412, 1610.)

Want of natural affection. Selfish indifference.

2. అంగట్లో అన్నీ వున్నవి, అల్లుని నోట్లో శని వున్నది.

There is every thing in the bazar, but Saturn is in the mouth of the son-in-law.

Some unfortunate circumstance prevented a son-in-law from availing himself of the good fare of his father-in-law.

Evil fate.

3. అంగట్లో బెల్లము గుళ్లో లింగానికి నైవేద్యము.

Offering the molasses in the bazar to the idol in the temple.

(See Nos. 910, 1396, 1560.)

Naivêdyam is the ordinary oblation.

Willing to be liberal at the expense of others.

4. అంగిట బెల్లము, ఆత్మలో విషము.

Molasses in the roof of the mouth, and poison in the heart.

(See Nos. 5, 834, 839.)

Honey in his mouth, words of milk;
Gall in his heart, fraud in his deeds. (Latin.)*

5. అంగిట విషము, మున్నాలికను తియ్యదనము.

Poison in the palate, sweetness on the tip of the tongue.

(See Nos. 4, 834, 839.)

Full of courtesy, full of craft.

6. అంటా ముట్టరాని అగ్రహారము.

An Agrahâram which should not be touched or felt.

An *Agrahâram* is a Brahman village or quarter.

Said of any thing that should scrupulously be avoided.

7. అంటూ సంటూ ఆసాదివానిది, రట్టూ రవ్వ గంగానమ్మది.

All the offerings go to the priest, the noise to Gangânamma.

(See No. 1545.)

Gangânamma is a certain village goddess.

8. అంటూ సంటూ లేని కోడలి దాని మేనమామ కొడుకు చిక్కుడు చెట్టుకిందికి పోయి పక్కలు మొగరవేశినాడట.

The wife's maternal uncle's son, who had nothing to do with ceremonial uncleanness, went and sobbed under the bean tree.

Chikkuḍu Cheṭṭu is the Lablab Cultratus, often grown over a shed in the yard of a Hindu's house.

Claiming relationship.

9. అంతమాత్రమా కొడకా చెవులు పట్టుకొని తడవేవు అన్నట్టు.

Am I so well off, my son, that you should feel my ears?

(See No. 819.)

Said by an old woman to a thief.

---

* Mel in ore, verba lactis,
Fel in corde, fraus in factis.

10. అంత్య నిష్ఠురముకన్నా ఆది నిష్ఠురమే మేలు.

Annoyance at the beginning is better than annoyance at the end.

(See No. 246.)

A prompt denial causes less annoyance than compliance with a request and disappointment in the end.

Better a friendly denial than an unwilling compliance. (German.)*

11. అందము చిందినట్టు, నాగరికము నష్టమయినట్టు.

His beauty has overflowed and his politeness has gone.

(See Nos. 12, 16.)

Said ironically of an ugly ruffian.

12. అందములో పుట్టిన గంధపుచెక్క, ఆముదములో పుట్టిన మడ్డి.

A piece of sandal wood born of beauty, and the dregs of castor oil.

(See Nos. 11, 16.)

13. అందని మాని పండ్లకు ఆశ పడ్డట్టు.

Like wishing for fruit which cannot be reached.

14. అందరికీ నేను లోకువ, నాకు నంబి రామాయ లోకువ.

I am below all, but Nambi Râmâya is below me.

15. అందరూ వకయెత్తు, అగస్త్యుడు వకయెత్తు, అతని కమండలం వక యెత్తు.

The whole people [of the earth], the sage Agastya, and his jar are all of equal weight.

The legend is that when all the great men of the earth had, on one occasion, assembled at Kailâsa, their weight was so great that the earth began to topple over. On this, Agastya was sent to weigh down the other side which he accordingly did, but his presence being afterwards required at Kailâsa, he transferred his virtue to his jar of holy waters, left it to balance the earth, and obeyed the summons.

---

* Besser freundlich versagen, als unwilling gewähren,

16. అందానికి రెండు బొందలు, ఆటకు రెండు తాళాలు.

Two holes in beauty; two cymbals in a dance.

(See Nos. 11, 12.)

Said of an ugly and bad dancer.

17. అందులో పసలేదు, గంజిలో వార్చుమన్నట్టు.

There is no substance in that, strain the rice water.

Equivalent to the English "there's nothing in him" or "there's nothing in it."

18. అంధునకు అద్దము చూపినట్టు.

Like giving a blind man a looking glass.

A blind man will not thank you for a looking glass.

19. అంబటి యేరు వచ్చినది అత్తగారూ అంటే, కొలబుర్ర నాచేతిలో వున్నది కోడలా అన్నదట.

"A river of porridge has come, mother-in-law!" she cried. "But *I* have the measure, daughter-in-law," replied the dame.

(See Nos. 155, 161.)

20. అంబలి తాగేవారికి మీసాలు యెగబట్టేవారు కొందరా.

Do people that live on porridge keep men to hold up their mustaches?

(See Nos. 856, 1608, 1792.)

Said of a poor man trying to appear grand.

A proud mind and a poor purse are ill met.

21. అకట వికటపు రాజుకు అవివేకి ప్రధాని, చాదస్తపు పరివారము.

A foolish minister, and a clumsy retinue, to a perverse king.

22. అక్కన్న మాదన్నగారు అందలమెక్కితే, సాటికి సరప్ప చెరువు కట్ట యెక్కినాడట.

When Akkanna and Mâdanna mounted their state palankin, Sarappa got on the bund of the tank to make himself equal.

(See No. 1857.)

Envying and mocking the wealthy.

Puppies imitating their mistresses. (Latin.)*

23. అగడ్తలో పడ్డ పిల్లికి అదే వైకుంఠం.

The moat is heaven to the cat that falls into it.

It cannot possibly escape, and dies.

An inextricable difficulty.

24. అగస్త్య భ్రాత.

The brother of Agastya.

Agastya was a great sage, who was not known to have any brother.

Applied to a new-comer, attempting to make himself out a great personage.

25. అగ్గువ అయితే అంగడికి వస్తున్నది.

When it is cheap, it comes to the bazar.

(See No. 857.)

26. అగ్గువ అయితే అందరూ కొంటారు.

When it is cheap, all will buy.

27. అగ్నిలో మిడత పడ్డట్టు.

Like a grass-hopper jumping into the fire (flame).

(See No. 177.)

To try, they say, to extinguish it.

Applied to rash acts.

---

* Catulæ dominas imitantes.

28. అగ్నిహోత్రమునకు పోయిన సోమిదేవమ్మ ఆరునెలల గర్భముతో వచ్చినది.

Sômidêvamma went for fire (for the sacrifice) and came back six months in pregnancy.

Sômidêvamma is an honorific title given to the wife of a sacrificing priest ; she is supposed to be very pious.

29. అగ్నిహోత్రములో ఆజ్యము పోసినట్లు.

Like ghee poured on fire.

To cast oil in the fire is not the way to quench it.

30. అచ్చం తిరుమణిధారి అయితే పుల్ల పట్టడంలోనే తెలుసును.

You can tell whether he is really a Vaishṇava or not by the way in which he holds the pencil.

Tirumaṇi is the clay used for the Sectarian mark worn on the forehead by Vaishṇavas, and *Pulla* is a bit of grass with which the mark is made.

Halt not before a cripple.

31. అచ్చివచ్చిన భూమి అడిగడే చాలును.

If the ground is lucky, a foot of it is enough.

Luck is all.

32. అటయితే కందిపప్పు, యిటయితే పెసరపప్పు.

In the one case Kandi, in the other Pesara.

(See No. 33.)

Kandi is the Cajanus Indicus ; *Pesara* is the Phaseolus Mungo.

Said by a Brahman quack referring to the recovery or death of his patient. In either case he is feasted.

33. అటయితే వైద్యకట్నము, యిటయితే వైతరణిగోదానము.

In the one case, Medical fees; in the other, the gift of a Vaitaraṇi cow.

(See No. 32.)

A cow is presented at funerals to a Brahman to enable the soul of the deceased to get across the burning river Vaitaraṇi which is said to separate heaven from earth.

Said by a Brahman priest and doctor.

34. అట్లువండే ఆవిడకు ఆరుగురు అమర్చవలెను.

A Hopper-woman requiring six people to assist her.

" Hopper" is a kind of cake (*Tamil* அப்பம்).

Said of a person giving himself airs.

35. అడకత్తులోని పోక.

Like a nut in the nippers.

Aḍakattu are nippers used for breaking Areca nuts.

To be between the hammer and the anvil. (French.)*

36. అడగనేరను, పూడ్చిపెట్టుమన్నట్టు.

I cannot ask, sweep the whole [into my dish].

Feigned modesty.

I don't want it, I don't want it, but put it into my hood. (Spanish.)†

37. అడిగేవానికి చెప్పేవాడు లోకువ.

He who has to answer is inferior to him who questions.

It is one thing to put questions, another to answer them.

38. అడియాశ పాడియాశ దుఃఖానకు కారణము.

Vain hopes are a source of grief.

Hope and expectation are a fool's income. (Danish.)‡

---

* Etre entre le marteau et l'enclume.
† No lo quiero, no lo quiero, mas échadme lo en la capilla.
‡ Haabe og vente er Giekerente.

39. అడవి కాచిన వెన్నెల.

Like moon-light in the jungle.

(See Nos. 1618, 1619.)

Wasted on a spot where it is not appreciated.

40. అడవి నక్కలకు కొత్వాలు దురాయా.

What does a wild Jackal care for the threats of a Police Officer?

(See No. 1094.)

What does the moon care if the dogs bark at her? (German.)*

41. అడివి వుశిరికకాయ, సముద్రపు వుప్పు కలిశినట్టు.

Like salt from the sea being mixed with Emblic Myrobalan grown in the [distant] jungle.

Uśirikakâya is the Emblica Officinalis.

Used with reference to an advantage gained by an unlooked for coincidence.

42. అడుగులోనే హంసపాదా.

What! a caret in the commencement?

Said by a man to an ignorant scribe who, in writing the customary invocation " *Śrî Ràmajaya*" at the heading of a letter, omitted a syllable.

Blundering at the very beginning of any business.

He who begins ill finishes worse. (Italian.)†

Well begun is half done.

43. అడుసులో నాటిన స్తంభము.

A post fixed in the mire [swinging to and fro].

(See No. 44.)

Said of a time server.

To sit on two stools. (Latin.)‡

---

* Was Kümmert's den Mond, wenn ihn die Hunde anbellen.
† Chi mal comincia, peggio finisce.
‡ Duabus sellis sedere.

44. అడ్డగోడమీఁది పిల్లి.

Like the cat on the cross wall.

(See No. 43.)

It can jump down either side.

Applied to an unprincipled, double-dealing person.

Jack o' both sides.

45. అడ్డెడు తవ్వెడు బియ్యము యిచ్చి అమ్మా నీ ప్రసాదము అన్నట్టు.

Like giving [a cook] two and a half measures of rice and saying, "Madam, this is your gift."

The cook gets four-fifths of the rice for herself, and yet she must be coaxed to cook the food. The allusion is to a traveller endeavouring to get some person to cook for him.

46. అతడు వుంటే మంగలవాణ్ని అయినా పిలుచును.

[Like a widow saying] "if he were alive, he would at least call the barber."

This is a reproach to the husband as being a useless fellow only fit to be employed as a messenger, and is also a joke, as the widow only, and not the wife, requires the services of a barber, to shave her head.

47. అతిరహస్యం బట్టబయలు.

The great secret is laid bare to all.

(See Nos. 525, 685, 1521.)

Tom Noddy's secret.

48. అత్త కొట్టిన కుండ అడుగోటి కుండ, కోడలు కొట్టిన కుండ కొత్త కుండ.

The pot broken by the mother-in-law was a cracked pot, the pot broken by the daughter-in-law was a new pot.

(See No. 51.)

49. అత్తగారి సాధింపు.

The rancour of a mother-in-law.

(See Nos. 54, 57, 532.)

Among Hindus the husband's mother, when living, rules the house, and to her the wife is subject.

The husband's mother is the wife's devil. (German.)*

---

* Des Mannes Mutter ist der Frau Teufel.

50\. అత్త చస్తే కోడలు యేడ్చినట్టు.

Like the daughter-in-law lamenting the death of her mother-in-law.

Feigned sorrow.

Crocodile tears.

51\. అత్తచేసిన పనులకు ఆరళ్లు లేవు.

There is no one to blame the mother-in-law.

(See No. 48.)

52\. అత్తతో చెప్పి అవు అనిపించలేడుగాని, లంభించడానకు బ్రహ్మకొడుకు.

He was not able to get the consent of my mother-in-law [to give me my wife,] but he is a very son of Brahmâ in reviling.

53\. అత్తపేరు పెట్టి కూతురిని కుంపట్లో వేసినట్టు.

Giving her child her mother-in-law's name, she threw it into the fire.

(See Nos. 386, 407, 1562.)

Cutting off one's nose to spite one's face.

54\. అత్త మంచి, వేముల తీపూ లేదు.

There is no goodness in a mother-in-law nor sweetness in Margosa trees.

(See Nos. 49, 57, 532.)

Vêmu is the Azadirachta Indica.

She is well married who has neither mother-in-law nor sister-in-law. (Spanish.)*

55\. అత్తలేని కోడలు వుత్తమురాలు, కోడలులేని అత్త గుణవంతురాలు.

Where there is no mother-in-law, the daughter-in-law is perfect; where there is no daughter-in-law, the mother-in-law is good tempered.

As long I was a daughter-in-law I never had a good mother-in-law, and as long as I was a mother-in-law I never had a good daughter-in-law. (Spanish.)†

---

* Aquella es bien casada, que no tiene suegra ni cuñada.

† En quanto fue nuera, nunca tuve buena suegra, y en quanto fue suegra, nunca tuve buena nuera.

56. అత్తవల్ల దొంగతనమున్ను, మగనివల్ల రంకున్ను నేర్చుకొన్నట్టు.

Deceitfulness is learnt from a mother-in-law, adultery is learnt from a husband.

Jealous watching leads to unfaithfulness.

At the gate where suspicion enters, love goes out.

If the wife sins, the husband is not innocent. (Italian.)*

57. అత్తవారింటి సుఖము మోచేతి దెబ్బవంటిది.

The pleasure felt in a mother-in-law's house is like a blow on the elbow.

(See Nos. 49, 54, 532.)

Happy is the wife who is married to a motherless son.

58. అత్తా వకరింటి కోడలే.

The mother-in-law was herself once a daughter-in-law.

The mother-in-law forgets that she was a daughter-in-law. (Spanish.)†

59. అత్తి పూచినట్టు.

Like the fig blossoming.

(See No. 1863.)

This tree (Ficus Glomerata) bears no apparent blossoms.

That is as likely as to see a hog fly.

60. అదంత్రునికి ఆశపెట్టరాదు, బలవంతునికి చోటివ్వరాదు.

You should not encourage vain hopes in a helpless dependant, nor give place to a powerful man.

61. అదికుమ్ము, యిదిదుమ్ము, పదరా పందిట్లోకి.

There are smouldering ashes there, and dust here ; let us go out into the Pandili.

(See No. 102.)

Pandili is a verandah thatched with leaves.

---

* Se la moglie pecca, non è il marito innocente.
† No se acuerda la suegra que fue nuera.

62. అదుగో అంటే ఆరునెలలు.

When he says, "here you are," it means six months.

(See No. 2091.)

One "Take it" is better than two "You shall have its." (French.)*

63. అదే పతకమయితే మనము బ్రతకమా.

If this were a brooch, might we not be made rich ?

Patakam (Sans. *Padaka*) is a valuable ornament attached to the *Kanthasara* (necklace). The allusion is to one made of false gold, and set with false gems.

Disappointment.

The treasure turned out charcoal. (Latin.)†

64. అదేమి రెడ్డీ వంగి వంగి నడుస్తావంటే, యెప్పటికాలు అట్టిట్టే అన్నాడట.

"What is it that makes you limp, Reḍḍi?" asked one. "My old leg is the same as ever," he replied.

Habit.

65. అద్దము మీద పెసరగింజ పడ్డట్టు.

Like a Pesara seed on a looking glass.

(For *Pesara* see No. 32.)

Used with reference to a remark aimed at a particular person, but conveyed in such general terms that he is unable to take notice of it.

He said devil, but meant you. (Dutch.)‡

66. అద్దములోని ముడుపు.

Like a bag of money in a looking glass.

Visionary prospects.

67. అద్దెకు వచ్చిన గుఱ్ఱాలు అగడ్తలు దాటుతవా.

Will hired horses leap over ditches ?

---

* Mieux vaut un tenez que deux vous l'aurez.
† Thesaurus carbones erant.
‡ Hij zegt duivel en meent u.

68. అడ్డె పేరంటము, శిడ్డె మురికి.

[Going to] an entertainment on hire is [to get] the dirt off a leathern ghî bottle.

Pêranṭam is an invitation given to married women on the occasion of any domestic festival. Family priests sometimes hire married women to attend on such occasions, the condition being that all presents received go to the priest. The food set before these substitutes is often bad.

Come uncalled sit unserved.

Go neither to a wedding nor a christening without invitation.

69. అధమునికి ఆలయ్యేటంతకంటే, బలవంతునికి బానిసె అయ్యేది మేలు.

Better be the hand-maid of a great man than the wife of a low fellow.

Better fare hard with good men than feast with bad.

70. అధిక ఆషాఢం.

An intercalary Âshâḍha.

The month Âshâḍha corresponds with June—July.

Said by a man when excusing himself for not observing the rules of the house in which he was staying.

71. అధికాశ లోకదారిద్ర్యము.

Excessive cupidity leads to excessive poverty.

Avarice bursts the bag. (French.) *

72. అని అనిపించుకోవలెనా అత్తగారా.

O mother-in-law, should you accuse me and bring a reproach on yourself in return ?

(See No. 780.)

Those who live in glass houses should not throw stones.

73. అన్న చొరవేగాని, అక్షర చొరవలేదు.

Clever at his meals, but stupid at his books.

(See Nos. 518, 1070, 1381, 1385.)

Well fed, but ill taught. (French.) †

He has two stomachs to eat, and one to work.

---

* L' avarice rompt le sac.

† Bien nourri et mal appris.

74. అన్నము పెట్టితే అరిగిపోతుంది, చీరయిస్తే చిరిగిపోతుంది, వాత పెట్టితే కలకాలము వుంటుంది.

If I give you rice, you will eat it up; if I give you a cloth, it will wear out; but if I brand you, it will last for ever.

Said by a stingy person to a beggar.

75. అన్నము లేకపోతే వరి అన్నము, బట్ట లేకపోతే పట్టుబట్ట.

If you have no common food, [give me] the best; if you have no common cloth, [give me] a silk one.

(See No. 1607.)

Said by an impertinent beggar when refused assistance by a stingy person.

76. అన్నరసముకన్నా ఆదరణరసము మేలు.

A kind reception is better than a feast.

Welcome is the best cheer.

In hospitality it is the spirit that is the chief thing. (Greek.)*

77. అన్నిబొండాల నీళ్లూ నీవే తాగరా అయ్యల్లా.

Alas! my son, drink the water of all the cocoanuts.

(See Nos. 507, 508, 1169.)

The father had refused to give his son a single cocoanut while alive, but offered him the whole after he had died of thirst.

To lock the stable door when the steed is stolen.

78. అన్నీ వున్నవి, అయిదువతనము లేదు.

I lack nothing, but I am a widow.

79. అన్యాయపురిలో ఆలూ మొగుడికి రంకు.

In the " city of injustice," husband and wife even are accused of adultery.

80. అపకారికయినా వుపకారమే చెయ్యవలెను.

You should do good even to him who has done you evil.

" *If thine enemy be hungry, give him bread to eat; and if he be thirsty, give him water to drink.*" Proverbs xxv. 21.

---

* Ξενίων δέ τε θυμὸς ἄριστος.

81. అప్పటిమాటలకు దుప్పటి యిచ్చినానుగాని, కలకాలము కప్పుకో నిచ్చినానా.

I presented you with the robe in return for the compliments you then paid me, but did I intend you to wear it for ever ?

(See No. 399.)

A liberal gift regretted and withdrawn.

Give a thing and take again,
And you shall ride in hell's wain.

82. అప్పవంక బావచుట్టము, ఆళ్లవంక తిరగలి చుట్టము.

He is nothing to me but my sister's husband; the millstone is only valued for the grain it grinds.

Âḷḷu is the plural of *Âruga* (Paspalum Scrobiculatum).

83. అప్పు ఆకటికి వచ్చునా.

Will a debt be repaid when you are hungry ?

Can you ever get a debt repaid when you are in want ?

84. అప్పు దొరికితే పప్పుకూడు.

If I could raise a loan, [I should be able to live on] dâl and rice.

An excuse made by a host for treating his guest with poor fare.

85. అప్పు ముప్పు.

Debt is misfortune.

Debt is the worst poverty.

86. అప్పు యిచ్చినవాడు బాగుకోరును, తీసుకొన్నవాడు చెడగోరును.

Your creditor will wish you well, your debtor will wish you ill.

He that doth lend doth lose his friend.
Money lent, an enemy made. (Portuguese.)*

---

* Dinheiro emprestaste, inimigo ganhaste.

87. అప్పు లేకపోతే వుప్పుగంజే మేలు.

Rice water and salt without debt are good.

(See No. 88.)

Without debt, without care. (Italian.) *
He is rich enough who owes nothing. (French.) †

88. అప్పులేని గంజి దోప్పెడే చాలును.

A cupful of rice water without debt is enough.

(See No. 87.)

Out of debt, out of danger.
Happy is he who owes nothing. (Greek.) ‡

89. అబద్ధాలకు అర్థములేదు.

No meaning can be given to erroneous expressions.

Applied to discrepancies in a statement.

90. అబద్ధాల పంచాంగముకు అరవైగడియలు త్యాజ్యము.

A bad almanack makes all the hours of the day unpropitious.

Applied to unreasonable objections.

There are 60 *Gaḍiyas* in a day ; a *Gaḍiya* therefore equals 24 minutes.

91. అబ్బిగాడు చస్తే ఆ పంచె నాది.

If the boy dies, that cloth is mine.

Want of feeling.

92. అబ్బితే శిగ, అబ్బకపోతే కాళ్లు.

If possible, [he seizes] the tuft; if not, the feet.

Applied to a base fellow who tries to ruin others, and, when he fails, cringes at their feet.

Anoint a villain and he will prick you, prick a villain and he will anoint you. (French.) §

---

* Est assez riche qui ne doit rien.
† Senza debiti, senza pensieri.
‡ *Εὐδαίμων ὁ μηδὲν ὀφείλων.*
§ Oignez vilain il vous poindra, poignez vilain il vous oindra.

93. అబ్బురాన బిడ్డ పుట్టెను, గడ్డపార తేరా చెవులు కుట్టుతాను.

The long desired child has been born, fetch a crow-bar and I will bore its ears.

(See No. 1778.)

Ridiculing unusual and extraordinary care being taken of any thing not worthy of it.

94. అభ్యాసము కూసు విద్య.

Practice [makes] art easy.

(See No. 1117.)

Practice makes perfect.
Custom makes all things easy.

95. అభ్యాసములేని రెడ్డి అందలమెక్కితే అటూ యిటూ అయినదట.

When the unpractised Reḍḍi got into a palankin, it swung from side to side.

(See Nos. 134, 396, 474.)

96. అమర్చినదాంట్లో అత్తగారు వేలు పెట్టినది.

The mother-in-law put her finger in every dish prepared [by the daughter-in-law].

No work and all the credit.

One man knocks in the nail, and another hangs his hat on it. (German.)*

97. అమావాస్య ప్రొద్దుకు వంగలు కాచునా.

Will the new-moon bring out the brinjals ?

Vanga (called by Europeans "brinjal") is the Solanam Melongena.

98. అమ్మగా మిగిలిన మేక.

The only goat remaining unsold.

A wretched fate.

* Der Eine schlagt den Nagel ein, der Andere hängt den Hut daran.

99. అమ్మ గృహప్రవేశము, అయ్య శ్మశానప్రవేశము.

The bride enters her husband's house, and the bridegroom enters the tomb.

(See No. 711.)

Regarding *Grihapravēśa* ("house-entering") see No. 803.

Applied to a great calamity happening when most unlooked for. Also to a luckless woman.

After a dream of a wedding comes a corpse.

100. అమ్మ చెడ్డ చేటుకు ముసుకు వకటా.

Is this miserable wretched woman to wear a veil?

101. అమ్మ తానూ పెట్టదు, తిరుచుకోనీ తిననివ్వదు.

The mother neither gives food herself [to her child,] nor allows it to beg.

102. అమ్మదగ్గర కింద పడుకొన్నా వకటే, అబ్బదగ్గర నేల పడుకొన్నా వకటే.

It is all one whether [the child] sleep on the ground with its mother, or on the floor with its father.

(See No. 61.)

Equally bad.

Where bad is the best, naught must be the choice.

Whatever way you take there is a league of bad road. (Spanish.)*

103. అమ్మ పెట్టేవి నాలుగూ అప్పుడే పెట్టితే చెయ్యనా.

If you had beaten me as my mother used to do, would I not have done [the work]?

Said by a daughter-in-law to her mother-in-law.

Applied to a person with whom mild measures are of no avail, with whom

There is no argument like that of the stick. (Spanish.)†

---

* Por do quiera hay su legua de mal camino.
† No hay tal razon como la del baston.

104. అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి.

When he went to sell, his bargains were [as ruinous as] a jungle; when he went to buy [his purchases were as bad as] firebrands.

Losing on both sides.

Buy and sell and live by the loss.

105. అయితంపూడి వుద్యోగము అయితే గియితే, ఆరావుల పాడిచేస్తే గీస్తే, పెరుగూ పాలూ మీవారికి పోస్తావా మావారికి పోస్తావా.

"Were I to be employed in Aithampûḍi, and possess six milch cows, would you supply milk and curds to your relations or to mine?"

The story is, that the wife being asked this foolish question by her husband answered "to my people," on which she was beaten.

106. అయితే అతడి ఆలాము, కాకపోతే దాసురాలాము.

"If we succeed, she shall be his wife; if not, she shall be a recluse."

Said by the parents of a girl, who had set their hearts upon getting her married to a certain man.

Either Cæsar or nobody. (Latin.)*

107. అయితే ఆరుగ, కాకుంటే కంది.

If the Âruga fails, we shall have Kandi.

(For *Âruga* see No. 82. For *Kandi* see No. 32.)

These are both sown together. The *Âruga* crop sometimes perishes.

To have two strings to one's bow.

Good riding at two anchors men have told;
For if one break, the other may hold.

---

* Aut Cæsar aut nullus.

108. అయినవారందరు ఆ దోవను పోగా, జంగాన్ని పట్టుకొని జాము యేడ్చినాడు.

When all his friends went away, he caught hold of a Jangam and cried for three hours.

Taking an unconcerned person into your counsels.

Jâmu is a watch of three hours, the day from sunrise to sunset being divided into four *Jâmus*.

109. అయ్యకు రెండో పెండ్లి అని సంతోషమేకాని, అమ్మకు సవితిపోరు అని యెరగడు.

[The son] is glad that his father has taken a second wife, but he little knows what quarrels there will be between her and his mother.

110. అయ్యకు విద్యా లేదు, అమ్మకు గర్వమూ లేదు.

When the husband has no learning, the wife has no pride.

111. అయ్య దాసండ్లకు పెట్టితే, అమ్మ జంగాలకు పెట్టినది.

When the master fed the Dâsaris (devotees of Vishṇu), the mistress fed the Jangams (devotees of Śiva).

Applied to a spirit of contradiction.

112. అయ్యనీటు అడిగితీరదు, అమ్మ దమ్మయపాలెంలో దంచుకొని తాగుతున్నది.

The foppish husband gives himself great airs, while his wife is living by pounding rice in Dammayapâlem.

113. అయ్య రాకుంటే అమావాస్య ఆగ్తె వుంటుందా.

If the priest does not come, will the new moon wait for him?

Time and tide wait for no man.

114. అయ్య వాతబెట్టినా బఱ్ఱె బ్రతకనా.

When his lordship brands the buffalo, will she get over it?

Said of a clumsy fellow, who makes a mess of every thing.

I meant to cross myself and put out one of my eyes. (Portuguese.)*

115. అయ్యవారిని చెయ్యబోతే కోతి అయినది.

His attempt to make [an image of] Gaṇêśa ended in [the moulding of] a monkey.

Mud images of Gaṇêśa are made and worshipped on the 4th day of the light fortnight in the month Bhâdrapada (August—September).

A ridiculous failure.

116. అయ్యవారు అటికంత, అయ్యవారి పెండ్లాము పుటికంత.

The Brâhman is like a small pot, and his wife is like a basket.

Spoken of things which do not match.

117. అయ్య సవాశేరు, లింగము అరవీశెడు.

The man [weighs] a seer and a quarter, the lingam [round his neck] two and a half.

(See Nos. 2070, 2074.)

118. అరచేత వెన్న పెట్టుకొని నేతికి యేడ్చినట్టు.

Like a man with butter in the palm of his hand, calling out for ghî.

(See No. 2002.)

119. అరచేతి రేగుబంటికి అద్దము కావలెనా.

Do you require a glass to look at a berry in the palm of your hand?

(See No. 1741.)

The berry spoken of is the fruit of the Zizyphus Jujuba.

As clear as crystal.

As plain as a pike-staff.

---

* Fui para me benzer, e quebrei hum olho.

120. అరచేతిలో వుప్పు పెట్టితే ఆరునెలలు తలుచుకోవలెను.

If he puts a little salt in the palm of your hand, you should think of it for six months.

The duty of gratitude.

121. అరచేతిలో వైకుంఠము చూపుతాడు.

He offers heaven in the palm of his hand.

Deceiving by false hopes.

122. అరణ్యరోదనము.

Lamentations in the jungle.

Of no avail.

123. అరవ యేడుపు.

Like a Tamil mourning.

Among the Tamilians, women are sometimes hired to mourn over a deceased person.

Applied to an unwilling performance of any duty.

124. అరవై యేండ్లయితే అరులు మరులు.

When sixty years have passed, dotage.

125. అరవై యేండ్లయిన తర్వాత అమ్మా అన్నాడట.

After sixty years had passed, he cried Ammâ (mother).

Second childhood.

Old men are twice children. (Latin.)*

126. అరవై యేండ్లయినవి, చదువుకోకుండా మొత్తుకొంచానా అన్నాడట.

Sixty years have passed; am I to do without learning?

An ironical speech.

An old dog will learn no tricks.

---

* Bis pueri senes.

127. అరవై వరహాలు యిచ్చినా అత్తవంటి బానిస దొరకదు.

Although you pay sixty Pagodas, you cannot obtain as good a handmaid as your mother-in-law.

Said jokingly of a mother-in-law not allowed to have the management of the house, but kept in subjection to her daughter-in-law.

128. అరిచే కుక్క కరవ నేరదు.

A barking dog never bites.

Great barkers are nae biters. (Scotch.)

A barking cur does not bite. (Italian.)*

129. అరిటాకు వచ్చి ముంటిమీద పడ్డా అరిటాకుదే కష్టము, ముల్లు వచ్చి అరిటాకుమీద పడ్డా అరిటాకుదే కష్టము.

The plantain leaf alike suffers, whether it falls on the thorn, or the thorn falls on it.

(See No. 419.)

130. అరిటిపండు వలిచి చేత వుంచినట్టు.

Like placing peeled plantain in one's hand.

(See No. 2004.)

Applied to any thing made perfectly easy.

131. అరుంధతీ కనపడదు, అధ్వాన్నమూ కనపడదు, అరవై వరహాల అప్పు మాత్రము కనపడుతున్నది.

I can't see the star Arundhati, botheration take it! I can see nothing but a debt of sixty pagodas.

Said by a man who had got over head and ears in debt for his marriage, when the priest pointed out the propitious star.

132. అర్తి దుఃఖం ఆరునెలలు, కడుపు దుఃఖం కలకాలం.

The grief of the neck [lasts] six months; the grief of the womb, for ever.

The "grief of the neck" signifies widowhood, when the marriage cord is broken. (See No. 878). The "grief of the womb" signifies the loss of a child.

---

* Can ch'abbaia non morde.

133. అర్థమూ ప్రాణమూ ఆచార్యాధీనము, తాళమూ దేహమూ నా ఆధీనము.

The money [in the box] and the soul [within the body] are made over to the spiritual guide, but the key and the body are retained by me.

Applied to giving a person only the form of authority, but no real power.

134. అలవాటులేని ఔపాసనం చెయ్యబోతే మీసాలన్నీ తెగకాలినవి.

The man unaccustomed to burnt-offerings burnt off his mustaches in the attempt.

(See Nos. 95, 396, 474.)

135. అలివిగాని ఆలిని కట్టుకొని మురిగిచచ్చెరా ముండా కొడుకు.

The miserable fellow is ruined by his wretched marriage.

The folly of being headstrong.

Marry in haste and repent at leisure.

136. అల్పునకు ఐశ్వర్యము వస్తే, అర్ధరాత్రివేళ గొడుగు తెమ్మన్నాడట.

When fortune smiled on a mean person, he ordered an umbrella to be brought at midnight.

An umbrella is a sign of rank and authority.

Set a beggar on horseback, he'll ride to the devil.

There is no pride like that of a beggar grown rich. (French.)*

137. అల్లి అడిగినది, యిల్లి యిచ్చినది, మల్లి మాయము చేసినది.

Alli asked for it, Illi gave it, Malli made away with it.

* Il n'est orgueil que de pauvre enrichi.

138. అల్లుడలిగితే కూతురిని తీసుకొని పోతాడు.

If the son-in-law gets in a huff, he will [only] take away the daughter.

Said by a father-in-law or mother-in-law.

139. అల్లుడికి నెయ్యీ లేదు, అల్లుడితోటి కూడా వచ్చినవారికి నూనే లేదు.

There is neither ghî for the son-in-law, nor oil for his friends.

Said of inability in a person to do that which his duty imperatively requires of him.

140. అల్లుడికి వండిన అన్నము కొడుకుకు పెట్టి కొట్టుకొన్నదట.

She grudgingly gave to her son the food prepared for her son-in-law.

The affection of a mother-in-law for her son-in-law.

141. అల్లులలో మల్లు పెద్ద.

Mallu is a great man among the weavers.

Great among low people.

Among the common people Scoggin is a doctor.

142. అవలక్షణము కలవానికి అక్షతలు యిస్తే, అవతలికి పోయి నోట్లో వేసుకొన్నాడట.

When sacred grain was given to a luckless fellow, he went away and ate it up (instead of placing it on his head).

The term *Avalakshaṇa* is applied to a man who bears unlucky marks on his person, or whose manners are inauspicious.

143. అవసరగానికి ఆకులో పెట్టు, నాకు నేలను పెట్టు.

Give the man who is in a hurry his food on a leaf, but give me mine on the floor.

The food of Hindus is ordinarily served on a large leaf or several small leaves sewn together.

Applied to a person wishing to have something done for himself in great haste, before others are attended to.

144. అవివేకితో స్నేహముకన్నా వివేకితో విరోధము మేలు.

Enmity with a wise man is better than friendship with a fool.

145. అవ్వను పట్టుకొని వసంతాలాడినట్టు.

Like playing games with your grand-mother.

Lit. "Throwing scarlet water over her," a sport among young people at marriages, &c.

(See No. 1041.)

Disrespectful and unseemly conduct towards elderly people.

146. అవ్వ వడికిన నూలు తాత మొలతాటికి సరి.

The thread spun by the grand-mother is only sufficient for the waist cord of the grand-father.

Waste of that gained by another's industry.

147. అవ్వా కావలెను, బువ్వా కావలెను.

I want grand-mother and I want food.

Said by a child who did not wish to leave its grand-mother, but who had to do so to get its dinner.

You cannot drink and whistle at the same time. (Danish.)*

* Man kan ikke drikke og pibe paa eengang.

148. అశుద్ధముమీఁద రాయివేస్తే ముఖాన పడుతుంది.

If you throw a stone into filth, it will fly into your face.

(See No. 336.)

If you will stir up the mire, you must bear the smell. (Danish.)*

Meddle with dirt, and some of it will stick to you. (Danish.)†

149. అశ్రద్ధపితాళ్లకు యేతాం తర్పణము.

The water drawn with the Picota is the drink offering of disregarded ancestors.

Tarpaṇa is a drink offering to the manes of deceased ancestors *(Pitṛis)*.

An irreverent fellow, when pressed by his friends to perform the ceremony, offered the water he was drawing for other purposes.

An unwilling action, done to satisfy others.

150. అసలు సోమిదేవమ్మ, అందులో వేవిళ్లు.

She is not only the wife of a priest, but is also in an interesting condition.

(See Nos. 483, 1214, 1829, 2034.)

A double excuse. Applied to idle persons.

Sick of the idles.

A large sheep thinks its wool heavy.

ఆ.

151. ఆ అంటే అపశబ్దము, నారాయణా అంటే బూతుమాట.

If I say " Â" (yes), it's wrong; if I say "Nârâyaṇâ," it's obscene.

(See Nos. 199, 365.)

Faults are thick where love is thin. (Welsh.)

152. ఆకలి ఆకాశమంత, గొంతుక సూది బెజ్జమంత.

The appetite is as great as the sky, but the throat is as small as the eye of a needle.

Applied to great ambition, but small abilities.

---

* Hvo som vil röre i Skarn, faaer og lugte det.

† Man bliver ei snarere skiden end af Skarn.

153. ఆకలి కాని భోజనము, ఆలిమీఁద లంజరికము.

Eating when the appetite is satisfied; unfaithfulness to a wife.

Both bad.

154. ఆకలిగొన్న కరణము పాతకవిలె తీసినాఁడు.

The hungry Karaṇam looked into his old accounts.

A *Karaṇam* is a village accountant.

155. ఆకలి మొత్తుతుంది అత్తగారా అంటే, రోకలి మింగవే కోడలా అన్నదట.

When the daughter-in-law said she was hungry, her mother-in-law told her to swallow the pestle.

(See Nos. 19, 161.)

Rôkali is a wooden pestle, five or six feet long, used for pounding rice.

156. ఆకలి రుచి యెఱుగదు, నిద్ర సుఖమెఱుగదు, వలపు సిగ్గు యెఱుగదు.

Hunger knows not taste, sleep knows not comfort, lust knows not shame.

(See Nos. 217, 606.)

Hunger is the best sauce.

157. ఆకాశ పంచాంగము.

A sky calendar.

(See Nos. 1006, 1785.)

A fanciful tale.

158. ఆకాశ వర్తకుఁడు.

A trader in the air.

A swindler. An impostor.

159. ఆకును అందదు, పోకను పొందదు.

It reaches not the leaf, it suits not the nut.

Quite inadequate.

160. ఆకుపోయి నూతపడితే, వెతకపోయి యేడుగురు పడ్డారట.

When the leaf went and fell into the well, seven men went in search and fell in after it.

The gain is not worth the candle. (French.)*

161. ఆగడపలు వేశినవి అత్తగారా అంటే, కొలబుర్ర నాచేతిలోనే వున్నది కోడలా అన్నదట.

"See! The signs of rain appear!" cried the daughter-in-law "What of that?" said the mother-in-law "*I* have the measure."

(See Nos. 19, 155.)

162. ఆగభోగాలు అక్క కుడిస్తే, అంబటి పరకలు బావ కుడిచినాడు.

While my sister enjoyed every luxury, my brother-in-law had nothing to eat but the scum of the porridge.

Said of a man who is poorly treated in his father-in-law's house while his wife fares well.

163. ఆగ్రహాన ఆనపెట్టుకొన్నట్టు.

Like taking an oath in a fit of passion.

164. ఆచారం అదిరిపడ్డది, ధూపార్తి తుళ్లిపడ్డది, కొత్త కుండ తేరా నెత్తాళ్లు వండుకొందాము.

Let our sanctity be scandalized, let the censer be shocked bring a new pot and let us cook sprats.

* Le jeu ne vaut pas la chandelle.

165. ఆచారం ఆచారం అన్నంభొట్లూ అంటే, పెద్ద చెరువు కుక్క ముట్టు కొన్నది అన్నట్టు.

[Seeing a hypocrite] they cried out, "O Annambhotlu! purity! purity!" He answered "Alas! a dog has touched the big tank."

166. ఆచారానకు అంతమూ లేదు, అనాచారానకు ఆదీ లేదు.

There is no limit to purity, nor any beginning to impurity.

Man is sinful from his birth, and never attains to perfect purity.

167. ఆచార్యుని తలచి నిప్పులో చెయ్యిపెట్టితే కాలదా?

If you think of your spiritual guide and put your hand in the fire, will it not be burnt ?

(See No. 761.)

168. ఆటా తీరె, పాటా తీరె, కోటలో రామరాజ్యము.

The dancing is over, the song is finished, and every one is as free as in the kingdom of Râma.

(See Nos. 278, 1644, 1867.)

169. ఆడదానిచేతి అర్థమూ, మొగవానిచేతి బిడ్డా బ్రతకదు.

Money left in the hands of a woman wont last ; a child left in the hands of a man wont live.

170. ఆడదాని మాట, నీళ్ల మూట.

A woman's word, a bundle of water.

A woman's mind and winter wind change oft.

171. ఆడది బొంకితే గోడ పెట్టినట్టు, మొగవాడు బొంకితే తడిక కట్టినట్టు.

If a woman lies, it's like building a wall ; if a man lies, it's like putting up a mat (easily seen through.)

172. ఆడ నేరక మద్దెలమీద తప్పు చెప్పినట్టు.

Not being able to dance, she abused the drum.

A bad workman complains of his tools.
An ill shearer never got a hook. (Scotch.)

173. ఆడపెత్తనము, తంబళి దొరతనము.

Woman's rule, a Tambaḷi's government.

A *Tambaḷi* is a Śaiva priest of low origin, who wears the sacred thread, and endeavours to observe Brahminical customs.

174. ఆడబోయిన తీర్థము యెదురుగా వచ్చినది.

The sacred water in which the man was going to bathe came to meet him.

(See No. 1820.)

A thing sought for to come to hand without trouble.

175. ఆడి తప్పరాదు, పలికి బొంకరాదు.

Having promised, you should not fail; having spoken, you should not lie (retract).

176. ఆ తండ్రికి కొడుకు కాడా.

Is he not the son of that father?

(See Nos. 185, 1019, 1977.)

Like father, like son.
Such a father, such a son. (Portuguese.)*
He is his father's son. (Latin.)†

177. ఆతురగానికి తెలివి మట్టు.

A hasty man is not wise.

(See Nos. 27, 853.)

He that is hasty of spirit exalteth folly. Proverbs xiv. 29.
A hasty man never wants woe.

---

* Qual o pai tal o filho.
† Patris est filius.

178. ఆ తుష్టికీ యీా నష్టికీ సరి.

That profit and this loss are equal.

179. ఆత్మస్తుతీ, పరనిందా, అర్థాపేక్షా, లేని మహానుభావుడికి నాకూ డబ్బు, శుద్ధశుంఠకు వాడికీ డబ్బా.

Am I, an upright man, not a boaster, a fault finder, nor covetous, to have one pice, and is this great fool to have a pice also ?

(See No. 788.)

In this speech a man committed the very three faults from which he boasted he was free.

180. ఆత్మా రావే నూతపడుదాము అంటే, ఆదివారము రోజున అందరమూా పడుదాము అన్నదట.

When he thought of putting an end to himself, his soul said within him " Let us wait until Sunday and all drown together."

The word " All" refers to the elements of which man is composed. Sunday is a propitious day.

Judge well before you act.

Consideration is the parent of wisdom.

181. ఆదాయములేకనే శెట్టి వరదబోడు.

Without [the hope of] gain, a Śeṭṭi will not venture into the flood.

(See No. 1902 .)

The *Śeṭṭis* (merchants) are very greedy and very cowardly.

182. ఆపతి మొక్కులు, సంపతి కుంట్లు.

Vows in times of trouble, carping [at the gods] in times of prosperity.

(See No. 1578.)

The devil was sick, the devil a monk would be;
The devil grew well, the devil a monk was he. (Latin.)*

* Aegrotat daemon, monachus tunc esse volebat;
Daemon convaluit, daemon ut ante fuit.

183. ఆ పప్పు యీ నీళ్లకు వుడకదు.

That pulse cannot be cooked with this water.

The pulse alluded to is the Cajanus Indicus (See No. 32) commonly called *Dâl* (Hind.) It requires to be boiled in good sweet water to make it soft and fit for eating.

A phrase similar to "That game won't pay," "That cock won't fight."

184. ఆపస్తంబులా ఆశ్వలాయనులా అంటే, ఆపస్తంబులమూ కాము, ఆశ్వలాయనులమూ కాము, అప్పారావుగారి హర్కారాలము అన్నారట.

When asked whether they belonged to the Âpastamba or Âśvalâyana sect, they replied "We are neither the one nor the other, we are messengers of Appâ Râu."

Utter ignorance of religion.

185. ఆ బుర్రలో విత్తనాలే.

They are seeds out of the same bowl.

(See Nos. 176, 1019, 1977.)

Coming from the same bad stock.

186. ఆమడలు దూరమయితే, అంతఃకరణాలు దూరమా.

If the leagues are long, are the hearts far distant ?

An *Âmaḍa* (4 *Kôs*) is a distance varying from 8 to 10 miles.

Distance cannot alter true friendship.

187. ఆముదపు చేటేగాని, బిడ్డ బ్రతకడము లేదు.

Only waste of castor oil, but not [saving] the child's life.

Useless endeavours.

188. ఆముదములో ముంచిన యేకువలె వున్నాడు.

He is like a flock of cotton dipped in castor oil.

To look like a drowned mouse.

189. ఆయం తప్పితే గాయమంత సుఖము లేదు.

If the vital parts escape, there is no comfort like that which follows a wound.

An invalid receives every attention from his friends.

190. ఆయన ముందర పోవలె.

He must die first, *or*
I must die before him.

An ambiguous phrase used by a bad wife.

191. ఆరగించగా లేనిది అడిగితే వస్తున్నదా.

Will a man get by begging, what was wanting in the feast ?

(See No. 698.)

192. ఆరాటపు కదురు యే రాటాన బెట్టినా బర బర.

The restless spindle, to whatever spinning wheel it may be attached, rattles.

193. ఆరుగ కోశిన ముహూర్తాననే కంది కూడా కొయ్యండి.

Reap the Âruga and Kandi together in the same propitious hour.

(For *Âruga* see No. 82, and for *Kandi* see No. 32.)

Applied to hasty actions.

194. ఆరు నెలలనుంచి వాయించిన మద్దెల వోటిదా గట్టిదా అని అడిగినట్టు.

Like asking if the drum is cracked or strong, after using it for six months.

195. ఆరెల మానుకింద బూరెల మాను విరగబడ్డట్టు.

Like a tree loaded with cakes falling below an Âre tree.

(See Nos. 1362, 1425, 1430, 1886.)

Âre is the Bauhinia Racemosa ; it bears fruit like cranberries.

Great luck.

196. ఆర్చేవా, తీర్చేవా, అక్కర వస్తే ములిగేవా.

Would you comfort me, or remove my grief, or if necessary would you plunge [into the water to save me] ?

Asking proofs of professed friendship.

A friend in need is a friend indeed.

197. ఆర్చేవారే గాని, తీర్చేవారు లేరు.

There are comforters but no real helpers.

198. ఆలికి అన్నము పెట్టడము వూరికి వుపకారమా.

Is feeding one's wife a benefit to the village ?

(See No. 350.)

199. ఆలిని వల్లని వానికి యీలకూరలో వుప్పు చాలదు.

For the husband who does not love his wife, there is not enough salt in the Îlakûra.

(See Nos. 151, 365.)

This herb (Salsola Indica) is occasionally used as a vegetable, and is naturally very salt.

Where there is no love, all are faults.

If you want a pretence to whip a dog, it is enough to say he ate up the frying pan.

200. ఆలి వంకవారు ఆత్మబంధువులు, తల్లి వంకవారు తగినవారు, తండ్రి వంకవారు దాయాదులు.

Your wife's people are your own relations; your mother's people are distant relations; your father's people are enemies (because they are co-heirs).

(See Vêmana Book II, 32.)

201. ఆలు కాదు, అది వ్రాలు.

She is not his mate but his fate.

(See Vêmana Book II, 15.)

202. ఆలు వల్లక అరవై యేండ్లు, మొగుడు వల్లక ముప్పయి యేండ్లు, బాలప్రాయము పది యేండ్లు.

For ten years they were children, for thirty years the husband disliked the wife, and for sixty years the wife disliked the husband.

Applied to an unprofitable and unhappy life.

203. ఆలూ మొగునిసందు పోట్లాట అద్దముమీద పెసరగింజ వేసినంత సేపు.

A quarrel between man and wife only lasts as long as a Pesara seed stays on a looking glass.

(For *Pesara* see No. 32.)

204. ఆలూ లేదు, చూలూ లేదు, కొడుకు పేరు సోమలింగం.

There is neither wife nor conception, but the son's name is to be Sômalingam.

(See Nos. 526, 936, 1470, 1471.)

We have no son and yet are giving him a name. (Spanish.)*

Count not your chickens before they are hatched.

* Hijo no tenemos, y nombre le ponemos.

205. ఆవగింజకు సందువుంటే, అరవై గారెలు అప్పుడే తిననా.

Had there been room for a mustard seed, would I not have eaten sixty more cakes?

A glutton suffering from indigestion after a feast was recommended to eat some mustard, when he replied as above.

206. ఆవ తిన్న అమ్మకు యేవ పారినదట.

The woman who fed on mustard grew strong.

Fattening on poor fare.

207. ఆవలింతకు అన్నదమ్ములున్నారుగాని, తుమ్ముకు తమ్ముడయినా లేడు.

Yawning has elder and younger brothers, sneezing has not even a younger brother.

Yawning is sympathetic, sneezing is not.

A good gaper makes two gapers. (French.)*

208. ఆవాలు ముద్ద చేశినట్టు.

Making mustard seed into a ball.

An impossible combination.

209. ఆవు చేనిలో మేస్తే, దూడ గట్టున మేసునా.

If the cow grazes in the field, will the calf graze on the bank?

Intimate friends, or near relatives, will follow in the same path.

* Un bon bailleur en fait bailler deux.

210. ఆవు పాడి యెన్నాళ్లు ఐశ్వర్యం యెన్నాళ్లు, బర్రె పాడి యెన్నాళ్లు భాగ్యం యెన్నాళ్లు.

How long will you have the cow's milk, and how long will you have your fortune? How long will your buffaloe's milk last, and how long will your riches endure?

(See Nos. 341, 873.)

Said to a man proud of his good fortune.

Riches have wings.

211. ఆవుల మళ్లించినవాడు అర్జునుడు.

Arjuna was the man who brought back the cows [of Virâṭa].

(See *Virâṭaparva* of the *Mahâbhârata.*)

Used when speaking of a man to whom the credit of any successful undertaking is really due.

212. ఆవులూ ఆవులూ పోట్లాడితే, లేగల కాళ్లు విరుగుతవి.

When the cows fight, the sucking calves' legs are broken.

When the great fall out, the poor suffer.

213. ఆశకు అంతము లేదు.

There is no limit to desire.

Much would have more.

No one is content with his lot. (Portuguese.)*

The more one has the more one wants. (Spanish.)†

214. ఆశపడి ఆరు లంఖణాలుచేస్తే, ఆవేళా జొన్న మెతుకేనా.

After fasting for six days, with the desire [of being fed with rice (i. e. dainty food given to an invalid)], am I only to have millet?

Failure of a foolish scheme.

---

* Ninguem se contenta com sua sórte.
† Quien mastiene, masquiere.

215. ఆశ బోధిస్తున్నది, అవమానము బాధిస్తున్నది.

Desire incites, the fear of shame prevents.

Shame may restrain what the law does not prohibit.

216. ఆశలేని కూటికి ఆకలి లేదు.

There is no appetite for food unhoped for.

217. ఆశ శిగ్గు నెరుగదు, నిద్ర సుఖమెరుగదు.

Avarice knows not shame; sleep knows not comfort.

(See No. 156.)

When sleep overpowers, comfort is not thought of.

218. ఆశాపాతక బాపడు గోచిపాతలో తూమెడు కట్టుకొన్నాడట.

The avaricious Brahman tied up a tûmu [of grain] in his clout.

(For *Tûmu* see No. 619.)

219. ఆసోది మాటలకు అర్థమూ లేదు, గుడ్డి కంటికి చూపూ లేదు.

There is no sense in words of condolence nor sight in a blind eye.

220. ఆహారమందూ వ్యవహారమందూ శిగ్గు పడకూడదు.

In eating and in business you should not be modest.

(See Nos. 241, 2012.)

A bashful dog never fattens. (German.)*

A modest man at Court is the silliest wight breathing.

---

* Es wird kein blöder Hund felt.

ఇ.

221. ఇంగువ కట్టిన గుడ్డ.

A rag which had held assafœtida.

(See No. 1861.)

Said of a man who is respected on account of his connection with the family of some famous person, no longer living ; or on account of his own greatness, now passed away.

222. ఇంటింటికీ మట్టి పొయ్యి.

Every house has an earthen fire-place.

(See No. 997.)

Every man has his faults.

223. ఇంటింటికీ వక మట్టిపొయ్యి అయితే, మాయింట మరి వకటి.

Every house has an earthen fire-place, my house is still worse off.

Acknowledging one's failings.

224. ఇంటికన్నా గుడి పదిలము.

